# సింగరేణి ఆధ్వర్యంలో మణుగూరులో కూడా మెగా జాబ్ మేళా నిర్వహించాలి

**ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఏరియా ఇన్ ఛార్జ్ ఎస్ఓ టు జీఎం ఎరుకల శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేత**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** సింగరేణి ఆధ్వర్యంలో మణుగూరులో కూడా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కొరకు మెగా జాబ్ మేళా నిర్వహించాలని సింగరేణి ఎండి బలరాం, డైరెక్టర్ పా గౌతమ్ పోట్రూ స్పందించాలని కోరుతూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం మణుగూరు ఏరియా ఇన్ ఛార్జ్ ఎస్ఓ టు జీఎం ఎరుకల శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్డి నాసర్ పాషా మాట్లాడుతూ సింగరేణి సిఎండి ఎన్ బలరాం (ఐఆర్ఎస్) ప్రత్యేక కృషితో ప్రభుత్వ సహకారంతో సింగరేణి ఆధ్వర్యంలో కోల్ బెల్ట్ ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాలలో కూడా నిరుద్యోగుల ఉపాధి కల్పనకు ప్రైవేటు సంస్థల సౌజన్యంతో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించి లక్ష్యం సాధించారని ఈ జాబ్ మేళా కార్యక్రమాలు అందరి ప్రశంసలు అందుకున్నాయి. ప్రత్యేకించి నిరుద్యోగులు ఎంతోమంది తమకు ఉపాధి దొరికినందుకు ఎంతగానో సంతోషించారన్నారు. ఇదే స్ఫూర్తితో మణుగూరులో కూడా సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తే మా ప్రాంత నిరుద్యోగులకు కూడా ఎంతోమంది సింగరేణి నిర్వాసితులకు స్థానికులకు సింగరేణి కార్మికుల పిల్లలకు ఉపాధి దొరికినట్లు అవుతుందనీ ఉన్నత చదువులు చదువుకుని, వృత్తి నైపుణ్యత శిక్షణ పొంది ఉద్యోగాలు దొరకక నిరాశ నిస్పృహలతో ఉన్న ఎంతోమంది యువతకు ఉపాధి కల్పనకు చేయూత నిచ్చినట్లు అవుతుందని ఆయన



అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు,అంగోత్ మంగీలాల్, నల్ల రమేష్, పెనుగొండ నాగార్జున, దుర్గం ప్రణయ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో ఆదివాసి గ్రామాలు

**పోలవరం ప్రాజెక్టుతో జేబులు నింపుకున్నది నాన్ ట్రైబల్స్ మరియు అధికారులు మాత్రమే**

**అగమ్య గోచరంగా ఆదివాసులు బతుకులు**



**సామాన్యుడి అస్త్రం దేవీపట్నం:** శనివారం నాడు దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ దేవీపట్నం మండలం భూకబ్జాలకు నిలియంగా మారిపోయిందని మైదాన ప్రాంతాల నుంచి వలస వచ్చిన నాన్ ట్రైబల్స్ దేవీపట్నం ఏజెన్సీ ప్రాంతాలలో ప్రభుత్వ, ఆదివాసి భూములను కబ్జా చేసి అక్రమ మార్గంలో పోలవరం ప్యాకేజీలు పొందారని అంతేకాకుండా ప్రభుత్వ భూములు కబ్జా చేసి తిరిగి ప్రభుత్వానికే అమ్మి కోట్ల రూపాయలు దండుకున్న చరిత్ర దేవీపట్నం మండలంలో ఉన్నదని ఇంతటి మహాత్కార్యానికి పాల్పడటానికి కారకులు అధికారులు ప్రజాప్రతినిధులని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి తిరిగి ప్రభుత్వానికే కోట్ల రూపాయలకు అమ్ముతుంటే అసలు ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు సిగ్గుందా లేదా అని ఆయన ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు నష్టపరిహారం పేరుతో గాని, పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మాణాలకు భూసేకరణ విషయంలో గాని నాన్ ట్రైబల్స్ ముంపుకు గురైన చోట్ల కోట్ల రూపాయలు దండుకున్నారు భూసేకరణలో భూములు అమ్ముకుని కోట్ల రూపాయలు దండుకున్నారు. ఈ పోలవరం ప్రాజెక్టు నాన్ ట్రైబల్స్ కు అధికారులకు వరంగా, ఆదివాసులకు శాపంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. నేటికీ దేవీపట్నం మండలంలో అనేక ప్రభుత్వ కార్యాలయాలు విద్యా సంస్థలు వంటివి తాత్కాలిక భవనాల్లోనే కొనసాగుతున్నాయని, వందల ఎకరాల భూములు నాన్ ట్రైబల్ కబ్జాలో ఉంటే వాటిని స్వాధీనం చేసుకొని ఉపయోగించుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఈ ప్రభుత్వాలు ఉన్నాయని ఆయన మండిపడ్డారు. మరోపక్క ఈ ప్రాంతంలో ఉన్నటువంటి అసలైన ఆదివాసులు నిర్వాసితులుగా మారి దశాబ్దాలు దాటిన వారికి నేటికి సరైన భూమి ప్యాకేజీ అందలేదని, పోలవరం నిర్వాసిత ఆదివాసి గ్రామాలు అగమ్య గోచరంగా ఉన్నాయని సమస్యల వలయంలో చిక్కుకొని సతమతమవుతూ ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. గత ప్రభుత్వాలు గానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం గానీ ఆదివాసి నిర్వాసితులను గాలికి వదిలేసాయని, కానీ కబ్జాలు చేసిన నాన్ ట్రైబల్స్ కి మాత్రం కోట్లు దోచిపెట్టి సకల సౌకర్యాలు కల్పించారని ఆయన మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థ ఉందా? అని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో భూములు అన్ని అన్యాక్రాంతం అవ్వటానికి 100 శాతం పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ అని వీళ్ళు కరెక్ట్ గా ఉంటే భూములు ఎందుకు అన్యక్రాంతమవుతాయని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీ ఆదివాసి ప్రజల పట్ల స్థానిక అధికారులు, ఐటిడిఏ అధికారులు,రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు అందరూ కూడా చిన్నచూపే చూస్తున్నారని, 1/70 చట్టాన్ని ఉల్లంఘించి వలసలు వచ్చి స్థిరపడినటువంటి నాన్ ట్రైబల్స్ కాలనీలు గాని గ్రామాలు గాని అన్ని మౌలిక సదుపాయాల తోటి వర్ధిల్లుతున్నాయని ఆదివాసి గ్రామాలు మాత్రం సమస్యల వలయంలో చిక్కుకొని సతమతమవుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఆదివాసి గ్రామాల్లో పర్యటించాలని ఆయన డిమాండ్ చేశారు. గత పది రోజులుగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ పరిధిలో అనేక మండలాల్లోని గ్రామాలను పర్యటించడం జరిగిందని, వెళ్లిన ప్రతి గ్రామాల్లో ఆదివాసులు సమస్యలు కోకొల్లలుగా కనిపించాయని, మరి అవి ప్రభుత్వ అధికారులకు స్థానిక ఎమ్మెల్యే మరియు ఇతర ప్రజాప్రతినిధులకు ఎందుకు కనిపించటం లేదని ఆయన ప్రశ్నించారు. ఆదివాసి చట్టాలు అమలు చేసే విషయంలో ఆదివాసి సమస్యలు పరిష్కరించే విషయంలో అలస్తత్వం వహిస్తే ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని ఆయన హెచ్చరించారు. దేవీపట్నం మండలంలోని పోలవరం ఆదివాసి నిర్వాసిత కాలనీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, భూమికి భూమి మరియు ప్యాకేజీ అందని వారికి తక్షణమే గుర్తించి అందించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, డివిజన్ కోఆర్డినేటర్ పీతప్రసాద్, కొండ దొరల సంఘం నాయకులు యాలగడ్డ నాగేశ్వరావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు కంగాల అబ్బాయి దొర, చోడి ఏడుకొండల రావు దొర, జోగిరాజు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ నిషేదిత గంజాయి అక్రమ రవాణా కేసులలోని నిందితుడిపై పీడియాక్టు నమోదు

**గంజాయి కేసుల్లోని నిందితుడు శివశంకర్ రెడ్డిపై పీడియాక్ట్ నమోదు చేసిన జూలూరుపాడు పోలీసులు**

**సామాన్యుడు అస్త్రం వైరా :** నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడి జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులలో నిందితుడిగా ఉన్న దుగ్గెంపూడి శివశంకర్ రెడ్డి అనే వ్యక్తిపై జూలూరుపాడు పోలీసులు పీడియాక్టును నమోదు చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారి సూచనల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ గారి సలహాలతో జూలూరుపాడు సీ.ఐ శ్రీలక్ష్మి గారు మరియు జూలూరుపాడు ఎస్సై బాధావత రవి, బూర్గంపాడు మండలం సారపాక,తాళ్లగొమ్మూరుకు చెందిన నిందితుడు శివశంకర్ రెడ్డిపై పీడియాక్ట్ నమోదుకై ఉన్నతాధికారులకు తగిన పత్రాలను సమర్పించారు.అక్రమార్జనే ధ్యేయంగా అలవాటుగా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నిందితుడు శివశంకర్ రెడ్డిపై బూర్గంపాడు, జూలూరుపాడు మరియు హైదరాబాద్- బాలనగర్ పోలీస్ స్టేషన్ల నందు కేసులు నమోదు చేయడం జరిగింది.తనపై ఉన్న కేసులలో జైలుకు పోయి,తిరిగి వచ్చి తన తీరు మార్చుకోకుండా మరలా గంజాయి రవాణాకు పాల్పడుతున్న నిందితుడిపై పీడి యాక్టును అమలు చేస్తూ, 23.10.2025న పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.ఉన్నతాధికారుల నుండి పీడియాక్ట్ ఉత్తర్వుల కాపీనీ అందుకున్న జూలూరుపాడు పోలీసులు చర్లపల్లి జైలు అధికారుల సమక్షంలో నిందితుడికి అందజేశారు.గంజాయిని అక్రమంగా రవాణా చేసి నిందితుడు శివశంకర్ రెడ్డి సంపాదించిన ఆస్తులను కూడా గతంలో గౌరవ కోర్టు వారి ఆదేశాలతో జూలూరుపాడు పోలీసులు జప్తు చేయడం జరిగింది. గంజాయి కేసుల్లోని నిందితుడిపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు పీడియాక్ట్ ను నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఇలాంటి నేరస్తుల వలన ఎంతో మంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.అందుకే గంజాయి సమూల నిర్మూలన కొరకు జిల్లా పోలీస్ శాఖ తరపున చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం అనే కార్యక్రమాన్ని చేపట్టి అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు,జిల్లా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని






తెలిపారు.అలవాటుగా ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పాడే వ్యక్తులను గుర్తించి,వారిపై కూడా పీడియాక్టులను నమోదు చేయనున్నామని తెలియజేసారు.నిందితుడు శివశంకర్ రెడ్డిపై పీడి యాక్ట్ నమోదయ్యేలా కృషి చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి మరియు సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

## జమ్మికుంట పట్టణంలోని దీపావళి కాకర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఖమ్మం పాటీ



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా వారి యొక్క కుటుంబ సభ్యులకు బోళ్ల కార్తీక్ అధ్యక్షతన కాకర్స్ యూనియన్ తరపున పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. యూనియ సభ్యులు బోళ్ల కార్తీక్, కొమురవెల్లి శివకుమార్, తడిగొప్పుల శ్రీనివాస్, గడ్డం దీక్షిత్, చొక్కారపు అఖిలేష్, దొడ్డే రమేష్, గుల్లి రఘు, దేవునూరి వినయ్, తది ఇతరులు పాల్గొన్నారు

## 'కాషాయ జెండా' తొలగింపు తీవ్ర వివాదానికి తెర లేపింది

**..కోనరావుపేటలో ఎంపీడీవో కార్యాలయం ముందు బీజేపీ శ్రేణుల బైఠాయింపు!..**



**సామాన్యుడి అస్త్రం కోనరావుపేట :** దీపావళి పండుగ వేళ కాషాయ జెండా తొలగింపు రాజన్న సిరిసిల్ల జిల్లాలో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కోనరావుపేట మండలంలోని నాగారం గ్రామంలో దీపావళి రోజున గ్రామ కార్యదర్శి మహమ్మద్ అప్సన కాషాయ జెండాను తొలగించారనే ఆరోపణలతో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున భగ్గుమన్నారు...

**ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన జ్వాల..**

ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు మండల అధ్యక్షుడు మిర్యాల కార్ బాలాజీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కోనరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.మత మనోభావాలను దెబ్బతీసే చర్యగా ఈ జెండా తొలగింపును బీజేపీ అభివర్ణించింది. పండుగ రోజున కావాలనే తమ జెండాను తొలగించి, ఉద్రిక్తత సృష్టించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు..

**ఎంపీడీవో, తాసిల్దార్‌కు వినతి..**

నిరసన అనంతరం, బీజేపీ నాయకులు ఎంపీడీవో శంకర్ రెడ్డి, తాసిల్దార్ వరలక్ష్మిలను కలిసి, తమ నిరసన కారణాలను వివరిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. కాషాయ జెండా తొలగింపునకు పాల్పడిన గ్రామ కార్యదర్శి మహమ్మద్ అప్సనపై వెంటనే కఠిన చర్యలు తీసుకోనీ సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యదర్శి పై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.రాబోయే రోజుల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలని కోరారు.

## అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు

**ఎకరానికి50వేల రూపాయలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్**




**సామాన్యుడు అస్త్రం వైరా :** శుక్రవారం నాడు అఖిలభారత ఐక్య రైతు సంఘం జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో పత్తి పంటచేనులను సంఘం ప్రతినిధి బృందం పరిశీలన చేసి అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి పంట పొలాలను పరిశీలన చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉదేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోతు కృష్ణ అఖిలభారత ఐక్య రైతు సంఘం కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి భానోతు ధర్మ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అకాల వర్షాలు తరచుగా కురుస్తున్న వల్ల రైతుల ఏసిన పత్తి పంట ఎక్కువ శాతం నష్టపోయిందని నష్టపోయిన పత్తి పంటకు ఎకరానికి 50వేయిల.రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నాటినుండి నేటి వరకు వేసిన పంట ఖర్చు పెట్టుబడులు అధికంగా అవ్వటంతో పత్తి పంట దిగుబడి తగ్గుతుందని రైతులు తెచ్చుకున్న ప్రైవేటు ప్రభుత్వ బ్యాంకు అప్పులు తీర్చలేని పరిస్థితిలో ఈనాడు రైతులు దివాలా తీసి ఇబ్బందులకు గురి అవుతున్నారని రైతుల పంటలకు పంట నష్టపరిహారం ఎకరానికి 50వేల రూపాయలు అందించాలని గత రైతు రుణాలు సంపూర్ణంగా మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని స్వామినాథ సిఫార్సు ప్రకారంగా కనీస మద్దతు ధర 10,500 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వానికి వారుడిమాండ్ చేశారు జూలూరుపాడు వ్యవసాయ మార్కెట్ పనులను తక్షణమే ప్రారంభించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వారు సూచించారు.అధిక వర్షాలు వల్ల పొలాలకు వెళ్లే రహదారులు కోతకు గురై రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని దీనివల్ల కొద్ది గొప్ప పండిన పంట కూడా ఇంటికి తీసుకొచ్చే స్థితి లేదని తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని మండలంలోని పంట పొలాలకు వెళ్లే రహదారులను మరమ్మతులు చేసి రైతులకు అనుకూలంగా ఉండే విధంగా మరమ్మతులు చేయాలని ప్రభుత్వానికి వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంగం మండల అధ్యక్ష కార్యదర్శులు లింగాల వీరభద్రం తోటకూరి నరేష్ మండల నాయకులు రాయలసీదు ఇరప రాములు ఎస్ మధు అనసూయ వెంకటమ్మ పుష్ప ధనమ్మ సిద్దు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

